RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana



## భూముల రీసర్వే కచ్చితత్వంతో చేయాలి

**వివరాలు పక్కాగా నమోదు చేయాలి**

**భూముల రీసర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వేములవాడ, జూలై 22 (తెలంగాణ వాణి)**

భూ భారతి కింద భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయా లని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వే ములవాడ అర్బన్ మండ లం చంద్రగిరిలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ సర్వే పనులు కొనసాగుతుండగా,బుధ వారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థా యిలో పరిశీలించారు.సర్వే యంత్రంతో వివరాలు ఎలా తీసుకుంటారో పరిశీలించి. అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవా ల్ మాట్లాడుతూ.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయా లని ఆదేశించారు.గ్రామంలో సర్వే పై రైతులకు ముందు గా సమాచారం అందించా లని సూచించారు.భూముల వివరాలను పూర్తి కచ్చిత త్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు.రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శి ఇతర అధికారులు సమన్వ యంతో పనులు గడువులో గా పూర్తి చేయాలని ఆదేశిం చారు. కార్యక్రమంలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి,ఏడీ సర్వే శ్రీనివాస్,తహసీల్దార్ జయంత్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## మైన్స్ రెస్క్యూ స్టేషన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎం.డి. రజాక్ హామీ**




**కొత్తగూడెం సింగరేణి, జూలై 22 (తెలంగాణ వాణి):**

ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎం.డి. రజాక్ హామీ ఇచ్చారు.బుధవారం కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించిన ఆయన, అక్కడి సభ్యులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెస్క్యూ స్టేషన్ సభ్యులు తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు.ప్రధానంగా రెస్క్యూ శిక్షణ (రెస్క్యూ ప్రాక్టీస్) కోసం వచ్చే మహిళలకు సరైన వసతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వారికి ప్రత్యేక వసతి గదులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మహిళలు, పురుషుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు (టాయిలెట్లు) ఏర్పాటు చేయడంతో పాటు, శిక్షణ కోసం వచ్చే పురుషులకు కూడా తగిన వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న బ్రిగేడ్ సభ్యులకు ప్రత్యేక వసతి గదులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యను కూడా పరిష్కరించాలని సభ్యులు కోరారు.సభ్యుల సమస్యలను విన్న రజాక్ సానుకూలంగా స్పందిస్తూ, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్తానని తెలిపారు. అలాగే ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ శ్రీ జనక్ ప్రసాద్‌కు వివరించి, ఇతర ఏరియాల్లోని మైన్స్ రెస్క్యూ స్టేషన్ల సమస్యలను కూడా సంబంధిత జనరల్ మేనేజర్ల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## మూడు రోజుల క్రితమే డీఎస్‌ఎఫ్‌ఐకి రాజీనామా చేశాను

**సస్పెన్షన్ ప్రచారం అవాస్తవం**

**విద్యార్థి ఉద్యమ నాయకులు రామ్ చరణ్**



**కొత్తగూడెం, జూలై 22 (తెలంగాణ వాణి):**

డీఎస్‌ఎఫ్‌ఐ సంఘానికి తాను మూడు రోజుల క్రితమే రాజీనామా చేశానని, ప్రస్తుతం ఆ సంఘంతో తనకు ఎలాంటి సంబంధం లేదని విద్యార్థి ఉద్యమ నాయకులు రామ్ చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.గత ఆరు నెలలుగా డీఎస్‌ఎఫ్‌ఐ కార్యకలాపాలకు దూరంగా ఉన్నానని, సంఘంలో ఎలాంటి బాధ్యతలు నిర్వహించలేదని పేర్కొన్నారు. అలాంటప్పుడు తనను సస్పెండ్ చేసినట్లు ప్రచారం చేయడం వాస్తవాలకు విరుద్ధమని అన్నారు.2020లో ఎస్‌ఎఫ్‌ఐలో చేరి పనిచేసిన అనంతరం కొన్ని పరిణామాల నేపథ్యంలో డీఎస్‌ఎఫ్‌ఐలో చేరానని, అయితే అక్కడ కూడా పలు కారణాలతో కొనసాగలేక రాజీనామా చేసినట్లు తెలిపారు. గతంలో తనపై వచ్చిన ఆరోపణల సమయంలో రాష్ట్ర కమిటీ తనకు అండగా నిలవలేదని, కార్యకర్తలకు ఇబ్బందులు ఎదురైనప్పుడు కూడా స్పందించలేదని విమర్శించారు.జిల్లాలో ప్రభుత్వ అధికారులు, ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ క్రమశిక్షణతో పనిచేశానని చెప్పారు. తనపై ఎలాంటి అనుమానాలున్నా సంబంధిత విద్యాసంస్థల నిర్వాహకులను అడిగి తెలుసుకోవచ్చన్నారు.నిజంగా నేను తప్పు చేసి ఉంటే అప్పుడే చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు సస్పెండ్ చేశామని ప్రచారం చేయడం రాజకీయ ప్రేరేపిత చర్య అని రామ్ చరణ్ ఆరోపించారు.ముందు డి అక్షరం పెట్టినంత మాత్రాన ఎస్‌ఎఫ్‌ఐ భావాలు రావు. నాపై ఎలాంటి తప్పుడు ప్రచారం చేసినా ప్రజలు నమ్మరు. ప్రస్తుతం డీఎస్‌ఎఫ్‌ఐతో నాకు ఎలాంటి సంబంధం లేదు అని రామ్ చరణ్ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ నేతల అరెస్టులు అప్రజాస్వామికం

**దేశంలో నియంతృత్వ పాలన సాగుతోందని**

**కాంగ్రెస్ నేతల విమర్శ**





**కొత్తగూడెం, జూలై 22 (తెలంగాణ వాణి):**

ప్రధాని నరేంద్ర మోదీ నివాసం వద్ద నిరసన తెలిపిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీల అరెస్టులను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అలాగే ఈ అరెస్టులను నిరసిస్తూ హైదరాబాద్‌లో ఆందోళన చేపట్టిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకోవడం అన్యాయమని డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, కోనేరు సత్యనారాయణ (చిన్ని) పేర్కొన్నారు.ఈ అరెస్టులను నిరసిస్తూ బుధవారం కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ కూడలిలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ నాయకులు నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతిపక్ష పార్టీల నేతలను బలవంతంగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధమని విమర్శించారు.నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీతో దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై న్యాయం కోరుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జి చేయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు.మోదీ ప్రభుత్వ హయాంలో దేశంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని ఆరోపిస్తూ, నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ, కొత్వాల శ్రీనివాస్‌రావు, మండే వీర హనుమంతరావు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు వై. శ్రీనివాస్‌రెడ్డి, పెద్దబాబు, కోడుమూరి శ్రీనివాస్‌రావు, జానీ పాషా, లోశెట్టి నాగార్జున, రాజేంద్ర ప్రసాద్, హనుమంతరావు, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఐఎన్‌టీయూసీ నాయకులు రజాక్, పీతాంబరం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, పరమేష్ యాదవ్, భువన సుందర్‌రెడ్డి, జేమ్స్ సునీల్, చింతలపూడి శేఖర్, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

**విద్యార్థుల జీవితాలతో**

**చెలగాటమాడుతున్న కేంద్రం**

**నీట్ పేపర్ లీకేజీ నిందితుల వెంటనే**

**అరెస్టు చేయాలి**

**కోరుట్ల పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ**

**ఆధ్వర్యంలో రాస్తారోకో**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు**

**జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల, జూలై 22 (తెలంగాణ వాణి)**

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతం గా నిరసన తెలియజేస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జి చేయడానికి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసి స్తూ కోరుట్ల పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజెంగి నందయ్య, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు కోరుట్ల కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి,కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ ధర్మారం సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి, అయిలాపూర్ సర్పంచ్ ద్యావనపల్లి రామకృష్ణ, చిన్న మెట్ పల్లి గ్రామ సర్పంచ్ రహీం,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు కో- ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామవరం డిస్పెన్సరీని అభివృద్ధి చేయాలి

**డాక్టర్, సిబ్బందిని ఏర్పాటు చేయాలి**

**సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కు వినతి పత్రం**

**అందజేత**

**ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**



**కొత్తగూడెం సింగరేణి. జూలై 22**

కొత్తగూడెం ఏరియాలోని రామవరం డిస్పెన్సరీ ని అభివృద్ధి చేయాలని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కోరారు.ఈ మేరకు బుధవారం సింగరేణి కార్పొరేట్ ప్రధాన ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ రాజ్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన సీఎంఓతో మాట్లాడుతూ ప్రస్తుతం రామవరం డిస్పెన్సరీలో ఒక నర్స్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రామవరం ప్రాంతంలో రిటైర్డ్ కార్మికులు, ప్రస్తుత కార్మికులు, డీఎల్ఆర్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో ఉన్నారని, చిన్న జ్వరం లేదా ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వారు కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌కు వెళ్లాల్సి వస్తోందని వివరించారు. డిస్పెన్సరీలో డాక్టర్ మరియు సిబ్బందిని ఏర్పాటు చేస్తే కార్మికులు డ్యూటీకి అబ్సెంట్ కాకుండానే చికిత్స పొందే అవకాశం ఉంటుందన్నారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు టాబ్లెట్లతో పాటు కుటుంబ సభ్యులకు కూడా అక్కడే వైద్య సేవలు అందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఐఎన్టీయూసీ యూనియన్ తరఫున సమర్పించిన వినతిపై సీఎంఓ కిరణ్ రాజ్ సానుకూలంగా స్పందించి, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎల్-నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి

**ఆయిల్ పామ్, అపరాలు, మొక్కజొన్న సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు**




**లక్ష్మీదేవిపల్లి, జూలై 22 (తెలంగాణ వాణి):**

ఎల్-నినో ప్రభావంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి నష్టాల ను నివారించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు సూచించారు.బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ, బోరు నీటిపై ఆధారపడి వరి సాగు చేయడం వల్ల నీటి కొరత ఏర్పడి దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల ఆయిల్ పామ్, అపరాలు, మొక్కజొన్న, జొన్న, కూరగాయల వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు.ఎల్-నినో పరిస్థితుల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్న ఆయన, రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని పిలుపునిచ్చారు.మండల వ్యవసాయ అధికారి దీపక్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం

**లక్ష్మీదేవిపల్లి, జూలై 22 (తెలంగాణ వాణి):**

మండల కేంద్రంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. పద్మ తెలిపారు.ఇంగ్లీష్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, కామర్స్, డైరీ సైన్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు సమర్పించాలని, 25వ తేదీ ఉదయం 10.30 గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు పీజీలో కనీసం 50 శాతం, బీసీ అభ్యర్థులు 55 శాతం మార్కులు సాధించి ఉండాలని, పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హతలు ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు అసలు విద్యార్హత ధ్రువపత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు.

## ఘనంగా జీఎం షాలెంరాజు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ఎఐటీయూసీ నాయకుల అభినందనలు**



**కొత్తగూడెం సింగరేణి, జూలై 22 (తెలంగాణ వాణి)**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెంరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని గుర్తింపు కార్మిక సంఘం ఎఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఆయన కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఐటీయూసీ నాయకులు జీఎంతో కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం ఏరియా అభివృద్ధి, గనుల ఉత్పత్తి పెంపు, కార్మిక సంక్షేమం, భద్రతా ప్రమాణాల మెరుగుదలకు షాలెంరాజు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బేరర్ సందబోయిన శ్రీనివాస్, పిట్ కార్యదర్శులు సౌజన్య, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

**ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమాన్ని**

**విజయవంతం చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

**పోతినేని సుదర్శన్‌రావు**






**కొత్తగూడెం, జూలై 22 (తెలంగాణ వాణి):**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధమైన విధానాలను అమలు చేస్తోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు ఆరోపించారు. ఆ విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.బుధవారం కొత్తగూడెంలోని మంచికంటి భవన్‌లో సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి అన్నవరపు కనకయ్య, కొక్కెరపాటి పుల్లయ్య, కులగాని బ్రహ్మచారి అధ్యక్షత వహించగా, పోతినేని సుదర్శన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2020లో రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలను రైతుల పోరాటాల కారణంగా కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్నప్పటికీ, ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం విద్యుత్ సవరణ బిల్లు, కార్మిక చట్టాల్లో మార్పులు వంటి చర్యల ద్వారా రైతులు, కార్మికుల హక్కులను హరిస్తోందని ఆరోపించారు.ప్రతి ఏడాది కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆ మాట నిలబెట్టుకోలేదని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పేరుతో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఎరువుల కొరత, రైతుల సమస్యలను పరిష్కరించకుండా ప్రశ్నించే వారిపై నిర్బంధ చర్యలు చేపడుతోందని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. ప్రసాద్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకాన్ని బలహీన పరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపిం చారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి. మధు మాట్లాడుతూ, కార్మికులు సాధించుకున్న హక్కులను కొత్త కార్మిక కోడ్‌ల ద్వారా నిర్వీర్యం చేస్తున్నారని, వాటి రక్షణ కోసం ఉద్యమాలు అవసరమని పేర్కొన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమంలో వేలాది మంది రైతులు, కార్మికులు పాల్గొని విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీని వాస్, కొండబోయిన వెంకటేశ్వర్లు, జి. పద్మ, శ్రీను, అర్జున్, రమేష్, నబీ, సత్య, వెంకటమ్మ, దొడ్డ లక్ష్మీనారాయణ, మొరం పూడి శ్రీనివాసరావు, నిమ్మల వెంకన్న, రాంబాబు, వెంకటే శ్వర్లు, నరేష్, వినోద్, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి

### రాజకీయ పార్టీల సహకారంతో ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు నమోదు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు



**ములుగు, జులై22 (తెలంగాణ వాణి)**

ములుగు ఎస్టీ శాసనసభ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు తెలిపారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, 2026 జూన్ 25 నుంచి బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలు సేకరిస్తున్నారని తెలిపారు. జిల్లాలో సుమారు 83.03 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ లెవల్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో మిగిలి ఉన్న ఓటర్లను మరోసారి సంప్రదించి, పెండింగ్‌లో ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటైజేషన్‌ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బీఎల్ఓ యాప్ ద్వారా వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటైజ్ చేసిన ఫారాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని సూచించారు. అవసరమైన చోట రీ-విజిట్ నిర్వహించి, ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా మిగిలిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆగస్టు 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఓటర్ల పేర్ల చేర్పు, సవరణలు, తొలగింపులు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే జరుగుతాయని స్పష్టం చేశారు. ఓటరు మరణించినా లేదా ఇతర కారణాలతో పేరు తొలగించాల్సిన సందర్భాల్లో కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని తెలిపారు.

# మైనర్ విద్యార్థినీ విద్యార్థులు డ్రైవింగ్ చేయడం నేరం: ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు



**భద్రాచలం, జులై 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

భద్రాద్రి జిల్లా భద్రాచలం మైనర్లు డ్రైవింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ రూల్స్ అధిగమించి అలాగే మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన అనుకోకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, మైనర్ విద్యార్థినీ విద్యార్థులు డ్రైవింగ్ చేయడమే నేరమని అనవసరంగా ఏమరుపాటుగా డ్రైవింగ్ చేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. బుధవారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు ట్రాఫిక్ రూల్స్ పైన మరియు మైనర్ డ్రవింగ్, నెంబర్ లేకుండా డ్రైవింగ్ వంటి అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పలు కళాశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులు ఇష్టానుసారంగా అలాగే విద్యార్థులు మద్యం సేవించి మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా అతివేగముగా వెళ్లడం వలన చాలాచోట్ల ప్రమాదాలకు గురి అయ్యి విద్యార్థినీ విద్యార్థులు గాయాలు పాలు అవడం ప్రతిరోజు పత్రికలలో మనం చూస్తూ ఉన్నామని అన్నారు. మైనర్ విద్యార్థులు వాహనాలు నడపడం నేరమని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మైనర్ డ్రైవింగ్, మొబైల్ తో డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వలన అనుకోకుండా జరిగే ప్రమాదాలు వల్ల ఆ కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో యన్ ఎస్ ఎస్ పిఓ లు డా ఎం . కిరణ్ కుమార్, బి. సుధాకర్ రావు మరియు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యారిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణతోనే గిరిజన యువతకు ఉజ్వల భవిష్యత్తు: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అశ్వరావుపేట, జూలై 22 (తెలంగాణ వాణి):**

భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కార్యక్రమాన్ని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యువతను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. యువత సమయాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే నైపుణ్య శిక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు, శిక్షణ పూర్తిచేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్‌తో 100 శాతం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల గిరిజన యువతకు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్, బ్యూటీ థెరపిస్ట్, కన్వెన్‌మెంట్ బుకింగ్ అసిస్టెంట్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ మేకప్ ఆర్టిస్ట్‌తో పాటు ఐటీ స్కిల్స్, ఏఐ, ఫోటోషాప్, అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, ఎంఎస్ ఆఫీస్, స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువత అశ్వరావుపేటలోని గిరిజన భవన్‌లో సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ (ఐఏఎస్), మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, ఐటీడీఏ అధికారి డేవిడ్ రాజు, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, ఎంపీడీఓ కిషోర్, తహసీల్దార్ జూపల్లి ప్రమోద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన యువత పాల్గొన్నారు.

# రాహుల్ దిష్టిబొమ్మ దహనం.. కాంగ్రెస్ తీరుపై బీజేపీ ఆగ్రహం



### ఢిల్లీలో జరిగిన పరిణామాలకు కాంగ్రెస్‌దే బాధ్యత: బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**కొత్తగూడెం, జులై 22 (తెలంగాణ వాణి)**

ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలకు మరింత ఆజ్యం పోస్తూ అల్లరి మూకలను రెచ్చగొడుతుందంటూ కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ శ్రేణులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో గల అమరవీరుల స్థూపం వద్ద దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడాతూ ఢిల్లీలో జరిగిన పరిణామాల నేపథ్యంలో దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే శక్తులకు రాహుల్ గాంధీ మద్దతు ఇస్తున్నారని తాము భావిస్తున్నామన్నారు. దేశంలో అల్లర్లు, ఉద్రిక్త పరిస్థితులు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి కొత్త విషయం కాదని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ దేశ ప్రజా స్వామ్య వ్యవస్థను గౌరవించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యతని ఆయన స్పష్టం చేశారు. సమస్యలు ఏమైనా ఉంటే పార్లమెంట్‌లో, చట్టసభల్లో చర్చించి ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. నిరసనల పేరుతో ఉద్రిక్త పరిస్థితులను సృష్టించడం ఏమాత్రం సమర్థనీయం కాదని పేర్కొన్నారు. అలాగే, భారతీయ జనతా పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రజాస్వామ్యబద్ధంగా దేశానికి సేవ చేస్తోందని వివరించారు. దేశ సమైక్యత, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపికి పోయేకాలం దాపురించింది : బత్తుల వీరయ్య



### ప్రశ్నించిన వారిని చితకబాదుతారా..?

### సంఘీభావం తెలిపితే అరెస్ట్ చేస్తారా ?

### ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతల అరెస్ట్ పై కొత్తగూడెంలో ధర్నా



**కొత్తగూడెం, జులై 22 (తెలంగాణ వాణి)**

బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని కులదోయమని ఎవరు చెప్పట్లేదు అవినీతికి పాల్పడ్డ మంత్రిని రాజీనామా చేయమని ప్రశ్నిస్తున్నామని, ప్రశ్నించడం పాపం అన్నట్టు ప్రశ్నిస్తే చితకబాదుతు, వాళ్లకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో పాటుగా తెలంగాణ నుండి వెళ్లిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా మరికొందరిని అరెస్ట్ చేయడం భారత దేశంలో కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు విధానాలను సూచిస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన మహా ధర్నాలో పాల్గొన్న బత్తుల వీరయ్య మాట్లాడుతు బిజెపి కేంద్ర ప్రభుత్వ హయాంలో 2021 నుండి నేటి వరకు 89 సార్లు పేపర్ లీకేజీల వ్యవహారం వెలుగు చూసిందని వివిధ పరీక్షలకు సంబంధించి విద్య శాఖ వివరించిన తీరు సిగ్గుచేటన్నారు. అదేవిధంగా 93 మంది గతంలో విద్యార్థులు దీని కారణంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారని, 2025 - 26 సంవత్సరం నాటికి నీట్ పేపర్ లీక్ వల్ల 26 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. 48 పర్యాయాలు రిటర్న్ పరీక్షలు జరిగాయంటే కేంద్ర ప్రభుత్వం ఎంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందో వేరేగా చెప్పనక్కర్లేదని ఎద్దేవా చేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాలన్న ఒకే ఒక్క డిమాండ్‌తో ఈరోజు భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు యువతీ యువకులు ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తుంటే పోలీసులను పెట్టి దౌర్జన్యం చేయడం జరుగుతుందని, పోలీసుల ముసుగులో బిజెపి, ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ నాయకులు మహిళలపై విద్యార్థులపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశ చరిత్రలోనే ఈ నిరసన ఒక కేంద్రానికి చెంపపెట్టు అని అన్నారు. పార్లమెంటులో ఈ అంశం లేవనెత్తకుండా సభను వాయిదా వేయడం సిగ్గుచేటు అన్నారు. నిరసన శాంతియుతంగా జరుగుతున్న ముక్కు పచ్చలారని విద్యార్థులపై ఇలాంటి చార్జి చేయడం సిగ్గుచేటు అన్నారు. మహిళలపై మగ పోలీసులు ప్రవర్తించిన తీరు గర్హనియమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఇలాంటి హింసకు పాల్పడుతుందని, కేంద్ర ప్రభుత్వం పరువు పోకుండా దాడులకు పాల్పడుతుందని, దేశ వ్యాప్తంగా ఈ నిరసనలు పెరగక ముందే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించి బీజేపీ తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.

# మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులందరినీ అన్ఫిట్ చేయాలి



### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో యాజమాన్యానికి మెమొరాండం అందజేత

**టేకులపల్లి, జూలై 22 (తెలంగాణ వాణి)**

బుధవారం ఉదయం కోయగూడెం ఓసిపి లో పిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్ అధ్యక్షతన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కెఓసి నందు పిఓ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. తొలుత సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కెఓసి కాలరీ మేనేజర్ పేరాల శ్రీనివాస్ కిఅందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ నెల జరిగిన మెడికల్ బోర్డుకు హాజరైన 124 మంది కార్మికుల్లో కేవలం 24 మందిని మాత్రమే అన్ఫిట్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత తక్కువ మందిని అన్ఫిట్ చేస్తే ఊరుకునేది లేదని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన యాజమాన్యాన్ని హెచ్చరించారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులందరినీ అన్ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు బొగ్గుగనుల్లో ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తూ అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడ్డారని తెలిపారు. బొగ్గుగనుల్లో పైకప్పులు కూలి ,బండల కింద చితికిపోయి చావుబతుకుల మధ్య కష్టించి పనిచేసి, బి.ఐ.ఎఫ్.ఆర్.లోకి పోయిన సింగరేణి కంపెనీని బతికించుకున్న చరిత్ర సింగరేణి కార్మికులదని పేర్కొన్నారు. అటువంటి కార్మికులు నేడు ఆరోగ్యం సహకరించకపోయినా విధిలేని పరిస్థితిలో సింగరేణిలో కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు ఉద్యోగం చేయలేక జీవనోపాధి కోసం, తమ వారసుల కారుణ్య నియామకాల కోసం మెడికల్ బోర్డుకు పోతే అన్ఫిట్ చేయకపోవడం దారుణమైన విషయమని, యాజమాన్యం వెంటనే అటువంటి కార్మికులను పునఃసమీక్ష చేసి మెడికల్ అన్ఫిట్ చేయాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మనోజ్ కుమార్,సర్వర్,దల్ సింగ్, సామెల్,కర్ణ,శంకర్,కిషోర్,సాంబశివరావు,వినీత్,మోహన్,షబ్బీర్, బొల్లద్దుల,శ్రీనివాస్ వెంకట నరసయ్య,సతీషు నాగేశ్వర రావు శివ,కనకరాజు మైకేల్,కిషోర్,పైడి రాజు ,హరిలాల్ ,శ్రీనివాస్,రంజిత్, నవీన్ కుమార్,కోటయ్య,కనకయ్య, మాసూద్, భాస్కర్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# నేడు అశ్వరావుపేటలో కాంగ్రెస్ ధర్నా

### రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసన

### భారీగా తరలిరావాలని పిలుపు

**అశ్వరావుపేట, జూలై 22 (తెలంగాణ వాణి):**



ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ ఈరోజు (జూలై ఉదయం 10 గంటలకు అశ్వరావుపేట రింగ్ రోడ్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నంశెట్టి సత్యనారాయణ తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన లోపాల కారణంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దీనిపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడాన్ని ఆయన ఖండించారు. విద్యార్థులకు మద్దతుగా పార్లమెంట్‌లో నిరసన తెలిపిన రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ ధర్నాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, విద్యార్థుల హక్కుల సాధన కోసం అందరూ ధర్నాకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

### విద్యార్థులపై లాఠీచార్జి ప్రజాస్వామ్యానికి విరుద్ధం

### సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ



**టేకులపల్లి, జూలై 22 (తెలంగాణ వాణి)**

నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ (అశోక్ అన్న వర్గం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి భానోత్ ఊక్ల డిమాండ్ చేశారు. బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై నిరసన తెలుపుతూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగ యువత, విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. గత రెండు నెలలుగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ రాజ్యాంగ ప్రతులతో, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలతో దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనలు కొనసాగుతున్నాయని, అలాంటి ఆందోళనలపై బలప్రయోగం చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పడిగా మంగన్న, ఇల్లందు సబ్ డివిజన్ కార్యదర్శి గుగులోత్ రామచందర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, ఈసం శ్రీను, పీవోడబ్ల్యూ నాయకులు ఆళ్లెం లక్ష్మి, బానోత్ సాలి, భూక్య బంగారి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా ఇర్సవడ్ల కిరణ్

### ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### డ్రైవర్ల సంక్షేమమే లక్ష్యమని నూతన కమిటీ హామీ



**ఏటూరునాగారం, జూలై 22 (తెలంగాణ వాణి):**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర థియేటర్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఆటో యూనియన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఆటో డ్రైవర్లు, యజమానుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో జరిగిన ఎన్నికల్లో ఇర్సవడ్ల కిరణ్ నూతన అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఎన్నికల అధికారులుగా పెండ్యాల ప్రభాకర్, గంపల శివకుమార్, చారి వ్యవహరించారు. మొత్తం 70 మంది సభ్యులకు ఓటరు స్లిప్పులు పంపిణీ చేయగా, 67 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవికి తాళ్లపల్లి కుమార్, ఇర్సవడ్ల కిరణ్ మధ్య హోరాహోరీ పోటీ జరగగా, కిరణ్ మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కార్యదర్శిగా గాడిచర్ల మహేష్, ఉపాధ్యక్షుడిగా యాకూబ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా ముదురుకోళ్ల సతీష్ విజయం సాధించారు. ఎన్నికల అనంతరం నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఆయనను శాలువాతో సత్కరించింది. మాజీ అధ్యక్షుడు తాళ్లపల్లి కుమార్ సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఇర్సవడ్ల కిరణ్, కార్యదర్శి గాడిచర్ల మహేష్, ఉపాధ్యక్షుడు యాకూబ్ పాషా, కోశాధికారి ముదురుకోళ్ల సతీష్‌లను సభ్యులు శాలువాలు కప్పి అభినందించారు. బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఇర్సవడ్ల కిరణ్ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రతి డ్రైవర్‌కు లేబర్ కార్డు, బీమా వంటి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, యూనియన్‌ను మరింత బలోపేతం చేసి డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, యజమానులు, ఎన్నికల అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికలు క్రమశిక్షణతో, ఐకమత్య వాతావరణంలో నిర్వహించబడటం విశేషంగా నిలిచింది.

తెలంగాణ వాణి
RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం । 23 । జూలై । 2026

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన మండల కోఆర్డినేటర్ సురభి రాజేష్



**అశ్వారావుపేట, జూలై 22 (తెలంగాణ వాణి):**
ములకలపల్లి మండలంలోని జగన్నాధపురం గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను మండల కాంగ్రెస్ బీఎల్ఏ కోఆర్డినేటర్ సురభి రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచనల మేరకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డిజిటలైజేషన్ పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ములకలపల్లి మండలంలో ఇప్పటివరకు సుమారు 80 శాతం డిజిటలైజేషన్ పూర్తైందని, మిగిలిన ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గుంటూరు సాయి, 18, 19 బూత్‌ల బీఎల్ఏలు చేకూరి రామాచారి, షేక్ జానీ, బీఎల్ఓ సంధ్య తదితరులు పాల్గొన్నారు.